పశుకాపరులు జాగ్రత్తలు వహించాలి



సాక్షి, సంగారెడ్డి జోన్: పశువులకు తగినంత మేత, నీరు ఉండేలా చూసుకోవాలి. చల్లని వాతావరణంలో పశువులు 20 శాతం మేత అదనంగా తీసుకుంటాయి. ఉష్ణోగ్రతలు తగ్గే ముందు, దాణా ఎక్కువగా వేయాలి. అదనంగా ఎండు గడ్డి వేయడంతో పశువుల్లో ఎక్కువ వేడి ఉత్పత్తి అవుతుంది. చల్లని వాతావరణంలో పశువుల ఖనిజం చాలా ముఖ్యమైంది. అది జీవక్రియ ప్రక్రియను ఎంతగానో ప్రభావితం చేస్తుంది. పశువులకు సరిపోయే స్థలం ఉంచి, సరిపడా ఎండు గడ్డిని వేయాలి. లేగ దూడలకు వెంట్రుకలు కత్తిరించకూడదు. వెంట్రుకలు శరీర ఉష్ణోగ్రతను కాపాడడానికి ఉపయోగపడుతుంది.



- వసంత కుమారి, జిల్లా పశు వైద్యాధికారి సంగారెడ్డి

ఎలక్ట్రానిక్ వస్తువులపై అప్రమత్తం



చలికాలంలో ఇంట్లో వినియోగించే ఎలక్ట్రానిక్ వస్తువులపై అప్రమత్తంగా ఉండాలి. ముఖ్యంగా వాటర్ హీటర్‌ను చిన్న పిల్లలను దూరంగా ఉంచాలి. టీవీ, రిఫ్రిజిరేటర్, రైస్ కుక్కర్, మిక్సీ, గ్లీజర్ విషయంలో చాలా జాగ్రత్తలు పాటించాలి. ఐఎస్ఐ మార్క్ ఉన్న వాటినే కొనుగోలు చేయాలి. ఇంటిలో గ్రౌండ్ ఎర్తింగ్ సరిగా ఉందోలేదో చెక్ చేసుకోవాలి. లేకపోతే కచ్చితంగా ఏర్పాటు చేసుకోవాలి. ముఖ్యంగా చిన్న పిల్లలను ఎలక్ట్రానిక్ వస్తువులకు దూరంగా ఉంచాలి.



- ఆకుల ప్రశాంత్, ఎలక్ట్రీషియన్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు సిద్దిపేట

పెరిగిన చలి.. జనం గజగజ

- వారం రోజులుగా తీవ్రంగా పెరిగిన చలి
- ప్రయాణికులు, నైట్‌డ్యూటీలు చేసే ఉద్యోగులకు తీవ్ర అవస్థలు

జహీరాబాద్ టౌన్: రాత్రి వేళ ప్రయాణించే వారు చలికి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గజగజ వణుకుతూ తప్పని పరిస్థితిలో ప్రయాణం చేస్తున్నారు. జహీరాబాద్ పట్టణం గుండా 65వ జాతీయ రహదారి వెళ్తోంది. రాత్రి పూట హెదరాబాద్–ముంబాయి, కర్నాటక రాష్ట్రాలకు రాకపోకలు సాగించేవారు నానా అవస్థలు పడుతూ కనిపించారు. రాత్రి వేళ బస్సు సర్వీసులు తక్కువగా ఉండడం వల్ల ప్రైవేట్ వాహనాల కోసం రోడ్డుపై ఎదురు చూస్తూ కనిపించారు. శరీరానికి వెచ్చని దుస్తువులు ధరించి, ముఖాలకు ముగుసు వేసుకున్నారు. కొంతమంది బస్టాండ్‌లో చలికి వణుకుతూ నేలపై పడుకున్నారు. రైల్వేస్టేషన్‌లో కూడా ప్రయాణికులు నేలపై పడుకోవడం కనిపించింది. చలికి సాధారణంగా ప్రజలెవరూ బయటకు వచ్చే పరిస్థితి లేకున్న మెడికల్ షాపులు మాత్రం ఎప్పటిలాగే రాత్రంతా తెరిచి ఉంచారు. పెద్దపెద్ద మాల్స్, వ్యాపార సంస్థల వద్ద విధులు నిర్వహిస్తున్న సెక్యూరిటీ గార్డులు ఇబ్బందులు పడడం కనిపించింది. కొన్ని చోట్ల చలిమంటలు కాసుకుంటున్నారు. ఉష్ణోగ్రతలు సింగిల్ డిజిట్‌కు పడిపోవడంతో రాత్రివేళ జహీరాబాద్ పట్టణంలోని రోడ్లు నిర్మానుష్యంగా కనిపించాయి. అత్యవసరమైతే తప్పా ఎవరూ బయటకు రావడం లేదు.



చలిలో వాహనాల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు



వెచ్చదనం కోసం చలి మంటలు కాసుకుంటున్న సెక్యూరిటీ గార్డులు

పశుగణాభివృద్ధికి కృత్రిమ గర్భనిర్ధారణ

- మండల పశువైద్యాధికారి డా.విశాల్

వటపల్లి(అందోల్): పశువుల ఉత్తమ జన్యు లక్షణాల అభివృద్ధి, పాలఉత్పత్తిని పెంచడానికి లింగ నిర్ధారణ జరిగిన వీర్యాన్ని వేయించుకోవాలని మండల పశువైద్యాధికారి డా.విశాల్ అన్నారు. బుధవారం అందోల్ మండంలోని రాంసాన్‌పల్లి గ్రామంలో పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాడి పశువులకు గర్భకోశ చికిత్సలు, సాధారణ చికిత్సలు, లేగ దూడలకు నట్టల నివారణ మందులు తాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులు పాడి పశువులకు లింగ నిర్ధారణ జరిగిన వీర్యాన్ని వేయించుకోవాలన్నారు. దీని వల్ల 95 శాతం ఆడ దూడలు జన్మిస్తాయన్నారు. పశువులకు సకాలంలో ఎద లక్షణాలు గుర్తించి ఎద సూదులు వేయించుకోవాలన్నారు. కార్యక్రమంలో డా.విహారిక, గోపాలమిత్ర సూపర్ వైజర్ సి.అర్జునయ్య అనీషాబేగం, శ్రీదేవి, గోపాల మిత్రులు, ప్రభు, నాగరాజు, పాల్గొన్నారు.



రాంసాన్‌పల్లిలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్న వైద్యులు

డ్రైనేజీ సమస్య పరిష్కారానికి కృషి



పాత ఎంఐజీకాలనీలో పర్యటిస్తున్న కార్పొరేటర్ సింధురెడ్డి

రామచంద్రాపురం(పటాన్‌చెరు): భారతీనగర్ డివిజన్ పరిధిలోని పాత ఎంఐజీకాలనీలో బుధవారం జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో «బస్తీదర్శన్» కార్యక్రమం నిర్వహించారు. ఇందులో కార్పొరేటర్ సింధు పాల్గొన్నారు. కాలనీలో జలమండలి అధికారులతో కలసి ఆమె పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాలనీలోని డ్రైనేజీ సమస్యలను పూర్తిస్థాయిలో పరిష్కారిస్తామన్నారు. కాలనీలోని మ్యాన్‌హోల్స్‌ను శుభ్రం చేయాలని అధికారులను ఆదేశించారు. అవసరమైన చోట కొత్త డ్రైనేజీ పైప్‌లైన్‌కు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. కాలనీ వాసులు తన దృష్టి తీసుకొని వచ్చిన సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని తెలిపారు. అనంతరం హెచ్ఐజీ కాలనీలో నూతనంగా నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను ఆమె పరిశీలించారు.

నంబర్ ప్లేట్లు లేకుంటే సీజ్ చేస్తాం



పోలీస్‌స్టేషన్‌కు తరలించిన వాహనాలు

కంగ్టి(నారాయణఖేడ్): వాహనాలకు నంబర్ ప్లేట్ లేకుండా రోడ్డుపైకి వస్తే సీజ్ చేసి, కేసు నమోదు చేస్తామని కంగ్టి ఎస్ఐ విజయ్‌కుమార్ హెచ్చరించారు. బుధవారం కంగ్టిలోని నేతాజీ క్రాంతిచౌక్‌లో వాహనాల తనిఖీ చేశారు. నంబర్ ప్లేట్లు, రిజిస్ట్రేషన్ కానివి, హెల్మెట్ లేకుండా వాహనాలు నడుపుతున్న 11 బైక్‌లను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అనంతరం సంబంధిత వాహన చోదకులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. అలాగే, మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై కేసులు నమోదు చేస్తామని తెలిపారు. తనిఖీలో ఎస్ఐ విజయ్‌కుమార్, ట్రైనీ ఎస్ఐ లక్ష్మీకాంత్‌రెడ్డి, శ్రావణకుమార్‌రెడ్డి, పండరి, కనకరాజు, సిబ్బంది పాల్గొన్నారు.

భక్తుల సందడి

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని రేజింతల్ గ్రామ శివారులో స్వయంభూగా వెలసిన సిద్ధివినాయక ఆలయంలో భక్తుల సందడి నెలకొంది. బుధవారం సంకష్టహార చతుర్థిని పురస్కరించుకొని భక్తులు అధిక సంఖ్యలో ఆలయానికి తరలివచ్చారు. నెలకోసారి వచ్చే సంకష్టహార చతుర్థినాడు స్వామివారిని దర్శించుకుంటే కోరిన కోర్కెలు నెరవేరుతాయని నమ్మకం. మంగళవారం అర్ధరాత్రి నుంచే ఆలయానికి భక్తుల రాక ప్రారంభమైంది. జిల్లాలోని నలుమూలల నుంచే కాకుండా సమీప కర్నాటక, మహారాష్ట్రాలకు చెందిన భక్తులు ఆలయానికి వచ్చి స్వామి వారిని దర్శించుకున్నారు.

ప్రత్యేక పూజలు

పటాన్‌చెరు టౌన్: సంకటహార చతుర్థిని పురస్కరించుకొని పటాన్‌చెరు మండలం రుద్రారం గణేష్ గడ్డ ఆలయం భక్తులతో కిటకిటలాడింది. స్వామి వారి దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. అర్చకులు సంతోష్ జోషి, జగదీశ్వర్ స్వామి, చంద్రశేఖర్, అయ్యప్ప, సతీష్ ప్రత్యేక పూజలు, హోమం నిర్వహించారు. భక్తులకు ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆలయ ఈఓ లావణ్య, జూనియర్ అసిస్టెంట్ ఈశ్వర్ తెలిపారు.



దర్శనం కోసం బారులు తీరిన భక్తులు

కొనసాగుతున్న చైర్మన్ కప్ పోటీలు



బాస్కెట్ బాల్‌లో గెలుపొందిన ఓడీఎఫ్ మెదక్ జట్టు

కంది(సంగారెడ్డి): మండల పరిధిలోని ఎద్దుమైలారం ఆయుధ కార్మాగారం (ఓడీఎఫ్)లో ఆర్మ్‌డ్ వెహికిల్స్ నిగమ్(ఏవియన్ యల్) చైర్మన్ కప్ క్రీడాపోటీలు రెండవ రోజూ బుధవారం కొనసాగాయి. ఈ పోటీల్లో దేశంలోని వివిధ రాష్ట్రాలకు చెందిన 5 ఓడీఎఫ్‌లకు చెందిన క్రీడాకారులు టోర్నమెంట్‌లో పాల్గొంటున్నారు. వాలీబాల్, బాస్కెట్ బాల్, క్రికెట్ పోటీలు జరుగుతున్నాయి. కార్యక్రమంలో ఓడీఎఫ్ అధికారులు, ఉద్యోగులు, కార్మికులు, క్రీడాకారులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌లో పలువురి చేరిక



పార్టీలోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి

నారాయణఖేడ్: నాగలిద్దా మండలం మావినెల్లికి చెందిన పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బుధవారం ఖేడ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. పార్టీలో చేరిన వారికి కండువాలు వేసి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను విస్మరించి ప్రజలకు చేస్తున్న మోసాలను గ్రహించి తాము బీఆర్ఎస్‌లో చేరినట్లు వారు తెలిపారు. ఖేడ్ మాజీ జెడ్పీటీసీ లక్ష్మీబాయి తదితరులు పాల్గొన్నారు.

అమిత్‌షా క్షమాపణలు చెప్పాలి

జహీరాబాద్ టౌన్: అంబేడ్కర్‌ను అవమానపరిచిన కేంద్ర హోంమంత్రి అమిత్‌షా క్షమాపణలు చెప్పాలని సమతాసైనిక్‌దళ్ జిల్లా అధ్యక్షుడు కరణం రవికుమార్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాజ్యాంగబద్ధంగా హోంశాఖ మంత్రిగా ఎన్నికైన అమిత్‌షా రాజ్యాంగ నిర్మాతను విమర్శించడం శోచనీయమన్నారు. ప్రపంచ దేశాలు అంబేడ్కర్ సంస్కరణలు అనుసరిస్తుంటే దేశ హోంశాఖ మంత్రి అవమానించడం బహుజన జాతులను విమర్శంచడమేనన్నారు. ఆయన బహిరంగ క్షమాపణలు చెప్పాలని, లేని యెడల ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో సమతా సైనిక్‌దళ్ నాయకులు శ్రీకాంత్, శేఖర్, అరుణ్ కుమార్, ప్రశాంత్, రాజు, బాలకృష్ణలు పాల్గొన్నారు.

ఢిల్లీలో ఎంపీ షెట్కార్ నిరసన

నారాయణఖేడ్: కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్‌షా భారత రాజ్యాంగ నిర్మాత డా.బీఆర్ అంబేడ్కర్‌పై చేసిన వ్యాఖ్యలకు క్షమాపణలు చెప్పి మంత్రి పదవికి రాజీనామా చేయాలనే పలువురు ఎంపీలు డిమాండ్ చేశారు. బుధవారం పార్లమెంట్ ఆవరణలో కాంగ్రెస్ ఎంపీలు అంబేడ్కర్ చిత్రపటాలతో నిరసన చేపట్టారు. జహీరాబాద్ ఎంపీ సురేష్ షెట్కార్, ఇతర ఎంపీలతో కలిసి నిరసనలో పాల్గొన్నారు. మంత్రి వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండించారు.



నారాయణఖేడ్ నిరసన తెలుపుతున్న ఎంపీ సురేష్ షెట్కార్

ఉచిత న్యాయ సేవలు పొందవచ్చు

- జిల్లా న్యాయసేవాధికారి సంస్థ కార్యదర్శి రమేశ్



ఖైదీ తినే భోజనాన్ని పరిశీలిస్తున్న రమేష్

సంగారెడ్డి టౌన్ : ఖైదీలు ఉచిత న్యాయ సేవలు పొందవచ్చని జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి రమేష్ పేర్కొన్నారు. బుధవారం కందిలోని సెంట్రల్ జైలును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ... ఖైదీలకు కనీస సదుపాయాలు కల్పించాలన్నారు. ఖైదీలకు సమయానికి మూలాఖత్ అందించాలని జైలు అధికారులకు సూచించారు. ఖైదీల కోసం వండే కూరగాయలు, బియ్యాన్ని పరిశీలించారు. అనంతరం వారితో మాట్లాడారు. కార్యక్రమంలో జైలు అధికారులు, న్యాయవాదులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సేంద్రియ ఎరువుల తయారీపై శిక్షణ

జహీరాబాద్ టౌన్: మహిళా రైతులకు డీడీఎస్ కేవీకే ఆధ్వర్యంలో బుధవారం సేంద్రియ ఎరువులు, కషాయాలు తయారీపై శిక్షణ ఇచ్చారు. జహీరాబాద్, మొగుడంపల్లి మండలాల్లోని మన్నాపూర్, జీడగడ్డ తండా, జాంగార్‌బోలీ తండా, ఉప్పర్‌పల్లి తండాకు చెందిన 25 మంది మహిళా రైతులు శిక్షణలో పాల్గొన్నారు. స్థానిక కేవీకేలో శాస్త్రవేత్తలు రమేష్, డాక్టర్ స్నేహలతలు శిక్షణ తరగతులు తీసుకున్నారు. సేంద్రియ ఎరువుల తయారీ వాటి ఉపయోగాల గురించి వివరించారు. పంటలకు ఆశించే తెగులు వాటి నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు కషాయాల వాడకం గురించి వివరించారు. కార్యక్రమంలో డీడీఎస్ సూపర్‌వైజర్లు బాలన్న, కేశమ్మ పాల్గొన్నారు.



సేంద్రియ ఎరువుల తయారీపై ఇస్తున్న శిక్షణ

క్లుప్తంగా

వ్యక్తిత్వ వికాసంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న సంగీత పాటిల్

రాయికోడ్(అందోల్): రాయికోడ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అల్లాపూర్ సాంఘిక సంక్షేమ ఎస్సీ బాలికల గురుకుల పాఠశాల ఇంపాక్ట్ ట్రైనర్ సంగీత పాటిల్, మండల విద్యాధికారి అంజయ్య సమక్షంలో బుధవారం విద్యార్థులకు వ్యక్తిత్వ వికాసంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పట్ల గౌరవంగా ఉండాలన్నారు. టీచర్లు చెప్పే పాఠ్యాంశాలు శ్రద్ధగా వినాలని చెప్పారు. సమయాన్ని వృథా చేయొద్దని సూచించారు. సెల్‌ఫోన్‌లకు దూరంగా ఉండటం మంచిదన్నారు. అలాగే, చెడు వ్యాసనాలకు దూరంగా ఉండి, తల్లిదండ్రుల ఆశలను నెరవేర్చడంపై దృష్టి పెట్టాలని తెలిపారు. కార్యక్రమంలో పీఎస్ హెచ్ఎం శ్రీనివాస్, గురుకుల ప్రిన్సిపాల్ దత్తు రాణి, వైస్ ప్రిన్సిపాల్ సౌమ్య, విద్యార్థులు పాల్గొన్నారు.

కనుల పండువగా శ్రీవారి కల్యాణం



ప్రత్యేక పూజలు పాల్గొన్న శ్రీనివాస్ గౌడ్

పటాన్‌చెరు : పటాన్‌చెరు మండలం లక్డారం గ్రామంలో వేంకటేశ్వర స్వామి కల్యాణం ఘనంగా నిర్వహించారు. స్వామివారిని పటాన్‌చెరు కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ శ్రేణులతో కలిసి దర్శించుకొని, కల్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు కాటా శ్రీనివాస్ గౌడ్‌ను ఘనంగా సత్కరించారు.

వర్మీ కంపోస్టు తయారీ పరిశీలన



వర్మీ కంపోస్టును పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కంగ్టి(నారాయణఖేడ్): మండలంలోని నాగూర్ (కే)లో బుధవారం వననర్సరీలో వర్మీ కంపోస్టు ఎరువు తయారీ విధానం ఎంపీడీఓ సత్తయ్య పరిశీలించారు. మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో తడి, పొడి చెత్తను వేరు చేసి నర్సరీల్లో వర్మీ కంపోస్టు తయారు చేసి నర్సరీల్లోని మొక్కలకు వేసి పెంచేలా చర్యలు తీసుకోవాలని పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. మిగతా నర్సరీల్లోనూ వర్మీ తయారీ ప్రారంభించాలని.. తాను ప్రత్యేక్షంగా పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు.

ఘనంగా ధ్వజస్తంభం ప్రతిష్ఠాపన



ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ జెడ్పీ చైర్ పర్సన్, మాజీ ఎమ్మెల్యే

సంగారెడ్డి : చౌటకూర్ మండలం చక్రియాల గ్రామంలోని మూడు రోజులుగా నిర్వహిస్తున్న లక్ష్మీఅనంత పద్మనాభ స్వామి పునశ్చరణ మహోత్సవాలు బుధవారం ముగిశాయి. ఈ సందర్భంగా ధ్వజారోహణ, పూర్ణాహుతి, మహాభిషేకం, మహదాశీర్వచనం కార్యక్రమాలు నిర్వహించారు. మహోత్సవాల్లో అత్యంత కీలకమైన ధ్వజ స్తంభ ప్రతిష్ఠాపన కనుల పండువలా సాగింది. హోమాలు,ప్రత్యే క పూజలు నిర్వహిస్తూ వేద పండితుల మంత్రోశ్చరణల మధ్య ధ్వజస్తంభాన్ని ప్రతిష్ఠించారు. మాజీ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్, జిల్లా పరిషత్ మాజీ చైర్ పర్సన్ మంజుశ్రీ, ప్రజా ప్రతినిధులు దర్శించుకున్నారు. కార్యక్రమంలో ఎంపీపీ మాజీ అధ్యక్షుడు వీరేందర్, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

తప్పులు లేకుండా సర్వే చేయాలి

సంగారెడ్డి టౌన్ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను ఎలాంటి తప్పులు లేకుండా పారదర్శకంగా నిర్వహించాలని ఎంపీడీఓ యాదగిరి అన్నారు. బుధవారం సంగారెడ్డి మండలంలోని తాళ్లపల్లి, కలబ్‌గూర్ గ్రామాల్లో సర్వేను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సర్వేలో అర్హుల వివరాలు జాగ్రత్తగా పరిశీలించి యాప్‌లో అప్‌లోడ్ చేయాలన్నారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ **జిల్లా వక్ఫ్‌బోర్డు మెంబర్‌గా అస్మషరీన్**

జోగిపేట(అందోల్): జోగిపేటకు చెందిన మాజీ కౌన్సిలర్ అస్మషరీన్ జిల్లా వక్ఫ్‌బోర్డు మెంబర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 2014–2019 వరకు అందోల్–జోగిపేట మున్సిపాలిటీ పరిధిలోని 19వ వార్డు కౌన్సిలర్‌గా పని చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ..వక్ఫ్‌బోర్డు సభ్యురాలిగా నియమించినందుకు మంత్రి దామోదర, రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. వక్ఫ్‌బోర్డు ఆస్తులను కాపాడేందుకు తన వంతు సహకారం ఉంటుందని పేర్కొన్నారు.

◆ **కనీస వేతనం చెల్లించాలి**

నారాయణఖేడ్: మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా నాయకులు మాణిక్ డిమాండ్ చేశారు. బుధవారం ఆయన మాట్లాడుతూ.. పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలను పెంచాలన్నారు. కార్యక్రమంలో సంఘ ఖేడ్ డివిజన్ కార్యద ర్శి రమేష్, కార్మిక సంఘ నాయకులు పాల్గొన్నారు.

◆ **మెగా వేకిల్ చెకింగ్**

న్యాల్‌కల్(జహీరాబాద్): మండలంలోని గంగ్వార్ చౌరస్తా వద్ద బుధవారం వేకువ జామున పోలీసులు మెగా వేకిల్ చెకింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ రూపేష్ ఆదేశాల మేరకు జహీరాబాద్ రూరల్ సీఐ హన్మంత్ ఆధ్వర్యంలో హద్నూర్ ఝరాసంగం ,రాయికోడ్ పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. సరైన ధ్రువపత్రాలు లేని వాహనాలను ఠాణాకు తరలించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ.. నిషేధిత గంజాయి, గుట్కాలను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని వాహనచోదకులను హెచ్చరించారు. కార్యక్రమంలో హద్నూర్, ఝరాసంగం ఎస్ఐలు రాజశేఖర్, నరేష్, ఆయా పోలీస్‌స్టేషన్లకు చెందిన 50 మంది సిబ్బంది పాల్గొన్నారు.

◆ **డ్రంక్ అండ్ డ్రైవ్‌లో జరిమానా**

పటాన్‌చెరు టౌన్: డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వాహనదారులకు సంగారెడ్డి జిల్లా కోర్టు జరిమానా, జైలు విధించిన సంఘటన పటాన్‌చెరు ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. ట్రాఫిక్ సీఐ లాలూనాయక్ కథనం ప్రకారం.. మంగళవారం నిర్వహించిన డ్రంకెన్ అండ్ డ్రైవ్‌లో 13 మందిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. వారిని బుధవారం సంగారెడ్డి కోర్టులో హాజరుపరచగా 10 మందికి ఒక్కొక్కరికి రూ.1500 జరిమానా.. మరో ముగ్గురికి రూ. 2 వేల జరిమానా విధించినట్లు ట్రాఫిక్ పోలీసులు పేర్కొన్నారు.

◆ **ఉపాధ్యాయులకు సన్మానం**

జహీరాబాద్ టౌన్: మొగుడంపల్లి మండలంలోని రాయిపల్లి తండా ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఇటీవల బదిలీపై వెళ్లిన ముగ్గురు ఉపాధ్యాయులను బుధవారం ఘనంగా సన్మానించారు. పాఠశాల హెచ్ఎంగా దేవిసింగ్ రాథోడ్, ఉపాధ్యాయులు వీరేశం, ఉమేష్‌లు బదిలీపై ఇతర పాఠశాలకు వెళ్లారు. అధ్వానంగా ఉన్న బడిని వారు చక్కగా తీర్చిదిద్దారు. విద్యాప్రమాణాలను మెరుగుపరచడంతో ప్రైవేట్ స్కూల్‌కు వెళ్లే విద్యార్థులు ప్రభుత్వం బడిలో చేరారు. టీచర్లను తండావాసులు, ఉపాధ్యాయులు శాలువాలు కప్పి, జ్ఞాపికలను అందజేశారు.

◆ **నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం**

జిన్నారం (పటాన్‌చెరు): ఉమ్మడి జిన్నారం, గుమ్మడిదల మండలాల్లో నేడు ఉ. 11 గంటల నుంచి మ.3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని విద్యుత్ శాఖ ఏడి ఈ దుర్గాప్రసాద్, ఏఈలు రవీందర్ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.

◆ **వైభవంగా అయ్యప్ప పడిపూజ**

జిన్నారం (పటాన్‌చెరు): జిన్నారం మండలం సోలక్‌పల్లి గ్రామంలో నిర్వహించిన అయ్యప్ప మహాపడిపూజ కార్యక్రమానికి పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. గ్రామానికి చెందిన జంగారెడ్డి గురుస్వామి 18వ మహాపడిపూజ గంగాధర్ గురుస్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరినట్లు తెలిపారు.

◆ **మురికి కాల్వలకు శంకుస్థాపన**

జిన్నారం (పటాన్‌చెరు): బొల్లారం మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డు వైఎస్ఆర్ కాలనీలో నిర్మించనున్న అంతర్గత మురికి కాల్వ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ కొలన్ రోజా బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ సతీష్, ఏఈ కిష్టయ్య, కాలనీ మహిళలు స్థానికులు పాల్గొన్నారు.

◆ **అమ్మ ఆదర్శ కమిటీలను రద్దు చేయాలి**

సంగారెడ్డి ఎడ్యుకేషన్: ప్రభుత్వ పాఠశాలలో అమ్మ ఆదర్శ కమిటీలను రద్దు చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షుడు సాయిలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్కావెంజర్, స్వీపర్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ బుధవారం కలెక్టరేట్ వద్ద నిరసన వ్యక్తం చేశారు. సాయిలు మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వీపర్, స్కావెంజర్లను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.

◆ **గ్రంథాలయాలతో లబ్ధి**

జహీరాబాద్ టౌన్: గ్రంథాలయం వల్ల విద్యార్థుల్లో పఠన నైపుణ్యాలు పెరుగుతాయని, పాఠశాలలో ఏర్పాటు చేసిన లైబ్రరీని సద్వినియోగం చేసుకోవాలని కాంప్లెక్స్ హెచ్ఎం.తుల్జబాయి అన్నారు. మొగుడంపల్లి మండలంలోని రాయిపల్లి తండా పాఠశాలలో రూం టు రీడ్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రంథాలయాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గ్రంథాలయాల్లో కథలు తదితర పుస్తకాలు అందుబాటులో ఉంటాయన్నారు. విద్యార్థులు అన్ని విషయాల్లో ప్రగతి సాధించేందుకు గ్రంథాలయాలు దోహదపడుతాయన్నారు.

◆ **సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ**

నారాయణఖేడ్: సీఎం సహాయనిధి నుంచి మంజూరైన చెక్కులను డీసీసీ ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి బుధవారం పంపిణీ చేశారు. నిజాంపేట మండలం జంబికుంటకు చెందిన జయరాంరెడ్డికి రూ. 60 వేలు, సత్తయ్యకు రూ.36 వేలు, కల్హేర్ మండలం రాపర్తికి చెందిన పండరికి రూ.60 వేలు మంజూరైన చెక్కులను అందజేశారు. ఖేడ్ మండలం కొత్తపల్లికి చెందిన శ్రీకాంత్‌కు రూ.60 వేలు, ర్యాకల్‌కు చెందిన ప్రభాకర్‌గౌడ్‌కు రూ.60 వేలు, సిర్గాపూర్ మండలం చీమల్‌పాడ్‌కు చెందిన లక్ష్మికి రూ.24 వేలు, పెద్దశంకరంపేట మండలం కమలాపూర్‌కు చెందిన రాజుకు రూ.60 వేలు, పోచయ్యకు రూ.60 వేలు, పెద్దశంకరంపేటకు చెందిన శాకాంబరికి రూ.9,500, కమ్మరి రమేష్‌కు రూ.16 వేలు, మనూరు మండలం దోవూరు తండాకు చెందిన డాక్యానాయక్‌కు రూ.60 వేలు, నిజాంపేటకు చెందిన శాంతమ్మకు రూ.24 వేలు మంజూరయ్యాయి. చెక్కులను ఉమ్మడి మెదక్ జిల్లా జెడ్పీ ప్రణాళిక సంఘం మాజీ సభ్యులు నగేష్ పంపిణీ చేశారు.

◆ **సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ**

జహీరాబాద్ టౌన్: మండలంలోని లచ్చనాయక్ తండాకు చెందిన కావేరి, సత్వార్ గ్రామానికి చెందిన రహింబీలు అనారోగ్యంతో బాధపడుతూ ఆస్ప త్రిలో చికిత్స పొందుతున్నారు. ఆర్థిక సహాయం కోసం ఎమ్మెల్యే మాణిక్‌రావుకు కలవడంతో ఆయన సీఎంఆర్ఎఫ్ నుంచి నిధులు మంజూరు చేయించారు. బుధవారం కావేరికి రూ.57 వేలు, రహింబీకి రూ. 14 వేల చెక్కులను తట్టునారాయణ అందజేశారు.